

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 18 ఫిబ్రవరి 2025 | పేజీలు : 04










- మాజీమంత్రి పల్లె, మంత్రి సత్య కుమార్ అనుచరుని మధ్య భూ వివాదం
- పోలీస్ స్టేషన్లో కేసులు
- మంత్రి అనుచరుడు దౌర్జన్యం అంటూ ఫిర్యాదులు
- తన తప్పు ఏం లేదంటున్న మంత్రి అనుచరుడు..

# రియల్ ఎస్టేట్‌తో రోడ్డున పడ్డ టిడిపి, బీజేపీ నేతలు



**అనంతపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ ప్రాంతంలో ప్రముఖ కియా కార్ల ఫ్యాక్టరీ సమీపంలో కోట్లాది రూపాయల భూముల కొనుగోలు అమ్మకాల విషయాల్లో లో లోపల ఉన్న ఆస్తి తగాదాలు ఒక్కసారిగా బగ్గుమన్నాయి. టిడిపి, బిజెపి నేతల మధ్య అంతర్గతంగా ఉన్న రియల్ ఎస్టేట్ వార్ తాజా పరిణామాలతో రోడ్డును పడినట్లు అయింది.. టిడిపి నేత,మాజీ మంత్రి మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపికి చెందిన రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ అనుచరుడు ఆదినారాయణ యాదవ్ మధ్య అంతర్గతంగా ఉన్న రియల్ ఎస్టేట్ గొడవలు బహిర్గతమయ్యాయి.. పోలీస్ స్టేషన్లో కేసులు వరకు వెళ్లడం రాష్ట్రంలో చర్చిని అంశంగా మారింది. మంత్రి సత్య కుమార్ యాదవ్ అనుచరుడు ఆదినారాయణ యాదవ్ దౌర్జన్యంగా స్థలాల ప్రహరీ గోడలను ఆదివారం కూల్చివేయడం , పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయడం చర్చనీ అంశంగా మారింది... ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన రాత్రి పొద్దుపోయే వరకు వేచి చూచిన పెనుగొండ పాత్రికేయులకు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.. దౌర్జన్యం చేశారని చెబుతున్నారు గాని దౌర్జన్యం చేసినట్లు ఎవరు ఫిర్యాదు చేశారు ? ఫిర్యాదు చేసిన వాళ్ళు రైతులా? రాజకీయ నాయకుల అన్నది సస్పెన్స్ గా పోలీస్ అధికారులు ఉంచారు.. ఇది సివిల్ పంచాయతీ అంటూ అధికారులు సమస్యను గుట్టుగా ఉంచారు.. రెండు వర్గాలు వారు కూటమి ప్రభుత్వంలో భాగస్వాములు ఉండడంతో ఆ ప్రాంత పోలీస్ అధికారులు కఠినంగా చర్యలు తీసుకోలేక ఇక్కట్ల గురవుతున్నారు.. వివరాల్లోకెళ్తే పెనుగొండ ప్రాంతంలో కియా కార్ల పరిశ్రమ ఏర్పాటు చేసే సమయంలో రియల్ ఎస్టేట్ బాగా జరిగింది.. లక్షల్లో ఉన్న భూములు కోట్లకు పడగలు వచ్చాయి.. కియా పరిశ్రమతో జాతీయ రహదారి అటు ఇటు భూముల రేట్లు బాగా పెరిగిపోయాయి.. ముఖ్యంగా కియా పరిశ్రమ, దాని అనుబంధ పరిశ్రమలు వచ్చిన పెనుగొండ ప్రాంతంలో రోడ్డు వైపునే కాకుండా లోపల ప్రాంతంలో కూడా భూముల ధరకు భూముల ధరకు రెక్కలు వచ్చాయి.. ఆ సమయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి కలిసి పెనుగొండ ప్రాంతంలో కియా పరిశ్రమ రాకముందే భారీగా భూములు కొన్నారని, తద్వారా ఆ భూములకు ఎక్కువ ధర పలికిందని చర్చ జరిగేది.. అయితే ఎవరు ఎంత భూమి కొన్నారు? ఎవరు పేర్లతో కొన్నారు? అందులో ఎంత అమ్మారు? ఇంకా ఎంత ఉన్నది అన్నది వారికే తెలియాలి.. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి , బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి పెనుగొండ ప్రాంతంలో భూములు కొన్నప్పుడు కొంత భూమిని బిజెపి నేత, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేరుమీద పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి.. ఆదినారాయణ యాదవ్ పై నమ్మకంతో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పెట్టుబడులు పెట్టినట్లు, ఆ మేరకు డాక్యుమెంట్ లు కూడా అధికారికంగా ఆదినారాయణ యాదవ్ పేరు మీద ఉన్నట్లు తెలియ వచ్చింది.. గతంలో వైసీపీలో ఉన్న ఆదినారాయణ యాదవ్ ప్రస్తుతం బిజెపిలో ఉన్నారు.. మంత్రి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో ఆదినారాయణ యాదవ్ బిజెపిలో చేరి ముదిగుబ్బలో చక్రం తిప్పుతున్నారు... ఈ నేపథ్యంలో పెనుగొండ ప్రాంతంలోని కియా ఫ్యాక్టరీ వద్ద భూముల కొనుగోలు, అమ్మకాల విషయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపి నేత ఆదినారాయణ యాదవ్ మధ్య రియల్ ఎస్టేట్ గొడవలు తాజాగా బహిర్గతమయ్యాయి.. ఈ వివాదంలో తన వాదనను బిజెపి నేత, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ సోమవారం అనంతపురంలో విలేకరుల వివరించారు.. దీనిపై మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,, బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి కూడా స్పందించి వివరణ లు ఇస్తే ఈ వివాదానికి కారణాలు ఏమి అన్నది తెలిసి అవకాశం ఉంది.. పెనుగొండలో మంత్రి సత్యకుమార్ అనుచరులు వీరంగం చేసి భూమి ప్రహరీని ధ్వంసం చేశారని, భూమి యజమాని ప్రభాకర్ రెడ్డి పై రాడ్లు, కర్రలతో దాడి చేసి, బెదిరింపులకు పాల్పడ్డారు అని బాధితులు కియా పోలీసులకు ఫిర్యాదు చేయగా, పొక్లెయిన్, కారును సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు స్థానిక పోలీస్ అధికారులు అధికారికంగా తెలిపిన విషయం తెలిసిందే.బిజెపి నేత ఆదినారాయణ యాదవ్ వివరణ ఇది.. మంత్రి సత్య కుమార్ అనుచరులు భూ ఆక్రమణలు అంటూ వచ్చిన వార్తలపై ముదిగుబ్బ ఎంపీపీ, బిజెపి నేత ఆదినారాయణ యాదవ్ స్పందించారు. కియా పరిశ్రమ వద్ద జరుగుతున్న భూవివాదం మీద ఆయన సోమవారం అనంతపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో క్లారిటీ ఇచ్చారు. ఆదినారాయణ యాదవ్ మాటల్లోనే ...గతంలో తాను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి 250 ఎకరాల భూములు కొనుగోలు చేశామని.. ఆ తర్వాత ఎవరి భూమి వారు వాటా ప్రకారం తీసుకున్నామన్నారు. కానీ పల్లె రఘునాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి వారి భూముల్ని అమ్మిన తర్వాత ప్రభాకర్ రెడ్డి సీన్లోకి వచ్చారని.. ఆయన నా భూమిని కాజేసే ప్రయత్నం చేస్తున్నారని.. దీనికి పల్లె రఘునాథ్ రెడ్డి సపోర్ట్ చేస్తున్నారన్నారు. ఈ భూమి వివాదం ఏడేళ్లుగా సాగుతోందన్నారు. కానీ మంత్రి సత్య కుమార్ వచ్చి 9 నెలలు మాత్రమే గడుస్తోందన్నారు. దీనిపై పల్లె రఘునాథ్ రెడ్డి అందర్నీ మంత్రి వద్దకు తీసుకెళ్లారని.. అయితే ఇది పార్టనర్స్ మధ్య సమస్య అని.. మీరే పరిష్కరించుకోవాలని సత్యకుమార్ సూచించినట్టు చెప్పారు. ఈ భూమి వాదంలోకి మంత్రిని ఎందుకు లాగుతున్నారో అర్థం కావడం లేదన్నారు. నిన్నటి రోజు జరిగిన సంఘటనలో కూడా అక్కడ ఎవరు పేదలు లేరని.. నా భూమిని అక్రమించి పనులు చేస్తున్నారని.. అడ్డుకుంటే వారే వచ్చి దాడులు చేశారని.. ఆ తర్వాత మా వాహనాల్లో రాడ్లు ఇతర ఆయుధాలు వేశారన్నారు. ఒక సినిమా సీన్ ని క్రియేట్ చేశారని ఆయన వాపోయారు. పైగా తామే డైల్ 100 కి కాల్ చేసి రక్షణ కల్పించాలని కోరామని.. అయితే పోలీసులు మరోరకంగా దీన్ని తప్పుదారి పట్టించారన్నారు. గతంలో కూడా ప్రభాకర్ రెడ్డి పదకొండున్నర కోట్లకు సంబంధించి వివాదం నెలకొందని.. దీనిపై కోర్టులో కూడా కేసు ఉందన్నారు. అక్కడ వేసిన రోడ్డును కూడా తవ్వించారని ఆయన చేస్తున్న దౌర్జన్యాలు అన్నీ కావన్నారు. అప్పట్లో అధికారం అడ్డం పెట్టుకొని నాపై చాలా ఒత్తిడి చేశారని చంపాలని కూడా చూశారన్నారు. కానీ తాను ఏ తప్పు చేయలేదు కాబట్టి కోర్టుకు వెళ్లి దీని నుంచి బయటపడ్డానన్నారు. ఒక ఫేక్ అగ్రిమెంట్ కూడా క్రియేట్ చేశారన్నారు. గతంలో ఎస్పీ సత్య ఏసుబాబు ఉన్న సమయంలోనే ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారని గుర్తు చేశారు. ఈ నా భార్య పేరు మీద ఉందని.. ఇందుకు పక్కా డాక్యుమెంట్లు కూడా ఉన్నాయని ఆదినారాయణ యాదవ్ వివరించారు... దీనిపై మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,, భూ యజమాని ప్రభాకర్ రెడ్డి ఏ విధంగా స్పందిస్తారో చూడాలి...

### బిల్లు అయ్యిందో నెలవారీగా

# ఎవరి వాటా వారికి ముట్ట చెప్పాల్సిందే

- విస్మరిస్తే సమస్యల సుడిగుండాలే - మెనులో కోత.. మాట్లాడితే వాత... - ఇదీ బీసి హాస్టళ్ల బాగోతం

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి**




బిసి సంక్షేమశాఖ అధికారి కార్యాలయం

బిసి సంక్షేమ హాస్టళ్ళనిర్వహణకు ప్రభుత్వం అందించే బిల్లులు కాగానే నెలవారీగా జిలా ్ల స్థాయి నుండి క్రింది స్థాయి వరకు ఎవరి వాటాలువారికి ముట్టచెప్పాల్సిందే. పొరపాటున విస్మరిస్తే ఆ వార్డెన్లు సమస్యల సుడిగుండంలో పడినట్లే. ఇది తమ అక్రమార్జనలో సహకారం అందిస్తున్నందుకు గాను ఎటువంటి భయం లేకుండా ధీమాగా అక్రమ బిల్లులతో భారీగా దండుకుంటున్న వార్డెన్లు నెలవారీగా ఈ తంతు కొనసాగించాల్సిందే. వార్డెన్లు సైతం మెనులో కోతపెడుతూ ప్రశ్నించే విద్యార్థులకు వాతపెట్టే దుస్థితి నెలకొంది. గుడిబండ మండలపరిధిలోని మందలపల్లి గ్రామంలో ఈ నెల 13వ తేదిన విద్యార్థులు ఆ రోజు మెనూ ప్రకారం గుడ్డు అడిగితే వంటమనిషి వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ చెయ్యి చేసుకోవడం చూస్తే హాస్టళ్ళ నిర్వహణ ఏపాటిదో అర్థమౌతుంది. వివిధ అక్రమ మార్గాలలో ఉన్న విద్యార్థులకంటే ఎక్కువ హాజరు చూపిస్తూ రోజువారి వంట సరుకులలో నాసిరకమైనవి కొనుగోలు చేస్తూ, మెనూలో కోత పెడుతూ లక్షలాది రూపాయలు అధిక బిల్లులు చేసుకుంటూ వార్డెన్లు దండుకుంటున్నట్లు తెలుస్తున్నది. అంతేకాకుండా అధికారులు హాస్టళ్ళలో ఆకస్మిక తనిఖీలకు వెళితే వార్డెన్‌లు ప్రత్యేకంగా కొంత మొత్తాలను ముట్టచెప్పుకోవాల్సిందే. ఈ అక్రమార్జనలో భాగంగా జిల్లా స్థాయి అధికారికి 3%, డివిజనల్ స్థాయి అధికారికి 5%, కార్యాలయ సిబ్బందికి 2% తో పాటు వివిధ సంఘాల నేతలకు కొంత పర్సెంటేజీని నెలవారీగా వార్డెన్లు ముట్టచెప్పుకుంటూ ఇష్టానుసారంగా హాస్టళ్ళ నిర్వహణ కొనసాగిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వ నిబంధనల మేరకు 3, 4 తరగతుల పిల్లలకు రోజువారీగా ఒక్కోక్క పిల్లవానికి రూ.38.35 పైసలు మేర నెలకు రూ.1150లు, 5 నుండి 10వ తరగతి పిల్లలకు ఒక్కోక్కరికి రోజువారీగా రూ.46.66పైసలు చొప్పున నెలకు రూ.1400లు, ఆపై తరగతులు చదివే వారికి ఒక్కోకరికి రూ.53.35పైల చొప్పున నెలకు రూ.1600లు చెల్లించడం జరుగుతుందని ఆ శాఖ అధికారులు తెలియజేస్తున్నారు. జిల్లా కార్యాలయంలోని ఆశాఖ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు మెట్రిక్, మరియు పోస్టు మెట్రిక్ విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా అన్ని హాస్టళ్ళలో 6611 మంది ఉన్నారని ఒక సమాచారం, 4882 మంది ఉన్నారని మరో సమాచారం ఇవ్వడం గమనార్హం. వారు ఇచ్చిన సమాచారం మేరకు 1829 మంది విద్యార్థుల వ్యత్యాసం కనబడుతోంది. ఈ మేరకు సరా సగటున వారి రోజువారి డైట్ బిల్లు వ్యత్యాసం సుమారు రూ.82,305 లు ఉండగా, నెలకు సుమారుగా రూ.24,69,150లు కనబడుతుండడం చూస్తే వాస్తవాలేమిటో తేటతెల్ల కావాల్సి ఉంది. అధికారులు చెబు తున్న లెక్కల్లోనే ఇంత గందరగోళం నెలకొందంటే ఇక వారి నిర్వహణలో పారదర్శకత తీరు ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. నెలవారి పర్సెంటేజీలు తీసుకోవడం కారణంగా హాస్టళ్ళ వార్డెన్లు ఏమి చేసుకున్నా పట్టించుకునే నాథుడు ఉండరు. తాము చేసే అక్రమ భాగోతాలను ప్రశ్నించే వారెవరూ ఉండరన్న ధీమాతో వార్డెన్లు ధనార్జన కోసం పేద పిల్లలకు సక్రమంగా మెనూను అమలుచేయక అరకొర నాసిరకమైన సరుకులతోనే కాలం గడుతున్నట్లు తెలుస్తున్నది. ఈ శాఖకు సంబంధించి పై అధికారులు సైతం అక్రమార్జనలో భాగస్వాములు కావడంతో తూతూ మంత్రంగా హాస్టళ్ళను తనిఖీ చేస్తుంటారు. వీటికి తోడు అధికారులు ప్రత్యేక తనిఖీల పేరుతో హాస్టళ్ళను విజిట్‌చేసినప్పుడు వారికి ప్రత్యేకంగా తగిన మోతాదులో కొంత మొత్తాలను చెల్లించుకోవాల్సిందే. వీటికి తోడు బిసి మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించినప్పటికీ వాటిని అరకొరగా మాత్రమే ఖర్చు చేసి మిగిలిన మొత్తాలను గుట్కాయ స్వాహా! అన్నచందంగా వ్యవహరిస్తుంటారు. చాలా మంది వార్డెన్లు ఖరీదైన సొంత కార్లు నిర్వహణ సాగిస్తున్నారంటే వారి ఆదాయం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమౌతుంది. జిల్లాలో ఎక్కువ మంది వార్డెన్లు తమ నెలవారి అక్రమ సంపాదన దాదాపు లక్ష రూపాయలకుపైమాటే అన్న ఆరోపణలు లేకపోలేదు. ప్రతి నెలా లక్షలాది రూపాయల అక్రమార్జనలో అధికారులు తూలుతూ హాస్టళ్ళ పారదర్శక నిర్వహణను గాలికి వదిలివేశారన్న వాదనలు పిల్లల తల్లిదండ్రుల నుండి సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా హాస్టళ్ళ నిర్వహణను గాడిలో పెట్టేందుకు ఉన్నతాధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### పల్లె పలుకుబడితో

# మా భూములు ఆక్రమణకు యత్నం

- మేము ఫిర్యాదు చేస్తే మాపైనే కేసు నమోదు - బిజెపి నేత, ఎంపిపి ఆదినారాయణ యాదవ్

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆదినారాయణ యాదవ్

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తన పలుకుబడితో అక్రమంగా తన భూములు కాజేసేందుకు యత్నిస్తున్నారని బిజెపి నేత ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణ యాదవ్ విమర్శించారు. నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. గతంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, గుంతకల్లు ప్రభాకర్, తాను కలిసి కియా సమీపంలో 250 ఎకరాలు కొనుగోలు చేశామన్నారు. ఎవరి భాగాలు వారు రిజిస్ట్రర్ చేసుకోగా పల్లె రఘునాథరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డిలు వారి భాగానికి వచ్చిన భూములు అమ్ముకున్నారన్నారు. తన భూమి అమ్మకుండా ఉంచుకోవడంతో ప్రస్తుతం ధరలు పెరగడంతో నా భూమిపై పల్లె రఘునాథరెడ్డి కన్నేశాడన్నారు. అందులోభాగంగా పదేపదే తన భూములను లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా గతంలో నకిలీ డాక్యుమెంట్‌తో అగ్రిమెంట్ చేయగా తాను పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు కూడా నమోదు చేశారని, అయితే చార్జిషీటు దాఖలు కాకుండా పల్లె రఘునాథరెడ్డి తన పలుకుబడి ఉపయోగించి అడ్డుకుంటున్నారన్నారు. అందులో భాగంగా ఆదివారం తన భూమిలో ప్రభాకర్ దౌర్జన్యంగా కాంపౌండ్ వాల్ నిర్మిస్తుండటంతో తన అనుచరులు డయల్ 100కు ఫిర్యాదు చేస్తే, తాను కూడా స్వయంగా సిఐకు ఫోన్ చేసి అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేశానన్నారు. అయతే పోలీసులు ఏకపక్షంగా తాను ఫిర్యాదు చేస్తే తానే దౌర్జన్యం చేస్తున్నట్లుకేసు నమోదు చేసినట్లు ఆరోపించారు. పల్లె రఘునాథరెడ్డి ఏదో విధంగా తన భూమిని ఆక్రమించుకునేందుకే అన్ని విధ్భాలా ప్రయత్నిస్తూ నన్ను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆదివారం జరిగిన వివాదంలో మంత్రి సత్యకుమార్ ప్రమేయం లేదని, మంత్రి సత్యకుమార్ అనుచరుడు కబ్జాకు యత్నిస్తున్నాడని ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. కేవలం భాగస్వాముల మధ్య విబేదాలే అన్నారు. తన భూమిని దక్కించుకునేందుకు న్యాయ పరంగా పోరాడుతానని ఆయన స్పష్టం చేశారు.

## ఎలాంటి ఆందోళన వద్దు యూనివర్శిటీలో సమస్యలన్నీ పరిష్కారం చేస్తాం

## సమస్యల పరిష్కారం కోసం మానవతా దృక్పథంతో వ్యవహరించాలి

## ప్రజా పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## వాల్మీకి బోయలను ఎస్టీలో చేర్చాలని డిమాండ్

4>>

# యూనివర్శిటీలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు బాధాకరం

- వైస్ ఛాన్సలర్ ఎస్.ఎ.కోరి పై తగు చర్యలు తీసుకుంటాం
- సెంట్రల్ యూనివర్శిటీని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపి,ఎమ్మెల్యే



విద్యార్థులతో వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఎంపి




మీడియాతో మాట్లడుతున్న ఎమ్మెల్యే శ్రావణీశ్రీ

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 17 ప్రబాతవార్త**

సెంట్రల్ యూనివర్సిటీ లో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు బాధాకరం వాటికి సంబందించిన వైస్ ఛాన్సలర్ ఎస్.ఎ.కోరి తోపాటు సంబందిత అదికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు.సోమవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని జంతులూరు గ్రామ సమీపంలో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.యూనివర్సిటీ లో గత కొన్ని రోజులుగా విద్యార్థులకు మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యం గురించి విద్యార్థులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకొని ఇక్కడికి రావడం జరిగిందన్నారు.యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైయింది కాదన్నారు.నిన్న జరిగిన సంఘటన మెదటిసారి కాదని ఇదే సంఘటన 2024 డిశంబర్ 8వతేది జరిగిందని,ఈ విషయం మీద అప్పుడు ఆంధ్రప్రదేశ్ గవర్నర్,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ కి లేఖ రాశమన్నారు.ప్రభుత్వం ద్వారా ఈ సమస్యను మరొసారి సంబందిత కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి వీసి నిర్లక్ష్యం మీద గతంలో జరిగిన సంఘటనల పట్ల తగు చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం విద్యార్థుల భద్రతా దృష్ట్యా సంబందిత పోలీసుల అదికారులతో మాట్లడి భద్రత విషయంలో తగిన సూచనలు చేయడం జరిగింది.

24 గంటలు సీసీటీవీ ద్వారా నిఘూ ఉంచాలని,అలాగే విద్యార్థులకు భోజన విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేని పక్షంలో కాంట్రాక్టర్‌ను మార్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. యూనివర్సిటీలో నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా సంబందిత శాఖలను ఆదేశించడమైనది.

# వైసిపి అసమర్ధ పాలనకు సాక్ష్యం విరిగిన డ్యాం గేట్లు

- నీరు తెస్తామని ఉన్న గేట్లను విరగొట్టి మరమ్మతులు చేయించలేదు - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధ్వజం



మరమ్మత్తు చేస్తున్న వాటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

సాగునీటి ప్రాజెక్టుల విషయంలో వైసిపిప్రభుత్వం అసమర్ధతకు పేరూరు జలాశయంలో విరిగిన గేట్లు సక్ష్యమని, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. వర్షపు నీటితో జలాశయం నిండిన సమయంలో జాగ్రత్తలు తీసు కోకుండా గేట్లు ఎత్తి వాటిని విరగొట్టారన్నారు. ఆ తర్వాత వాటిని మర మ్మ తులు చేయకుండా నిర్లక్ష్యం వహించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే పరిటాల సునీత పేరూరు జలాశయం గేట్లతోపాటు ఈ ప్రాజెక్టుకు నీరు అందించే విషయంపై ముఖ్యమంత్రి చంద్ర బాబు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం పేరూరు జలాశయం గేట్ల మర మ్మత్తులకు 1.21 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. గత వారం రోజు లుగా మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే విరిగిన గేట్ల బాగాల ను బయటకు తీశారు.

వీటిని కర్నూలుకు తీసుకెళ్లి అక్కడ మరమ్మ త్తులు చేయించనున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను ఎమ్మెల్యే సునీత పరిశీ లించారు. సోమవారం జలాశయం వద్దకు వెళ్లి మరమ్మత్తులను పరిశీ లించి, ఎప్పటిలోగా పనులు పూర్తవుతాయని అధికారులనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లో పేరూరు జలాశ యంకు హంద్రీనీవా నీళ్ల తీసుకొస్తామ ని ప్రకాష్‌రెడ్డి ప్రగల్బాలు పలికారని, తీరా చూస్తే ఉన్న గేట్ల ను కూడా విరగొట్టి పెట్టాం న్నా రు. అప్పట్లో వర్షానికి జలా శయం లోకి నీరు వస్తే.. అది ఏరులైందన్నారు. ఆ తర్వాత గేట్ల మరమ్మత్తుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దీని వల్ల జలాశయంలోకి నీరు వచ్చిన నిలబడని పరిస్థితి ఏర్పడిందన్నారు. హంద్రీ నీవా గురించి, రైతుల ప్రయోజనాల గురించి ఆలోచిస్తున్నట్టుగా మాట్లాడే ప్రకాష్‌రెడ్డి, తన హయాంలో గేట్లు విరగొట్టి, వాటికి ఎందుకు మరమ్మత్తులు చేయించ లేదని ప్రశ్నించారు. రైతుల ప్రయోజనాల కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తోందని, పేరూరుకు హంద్రీనీవా నీరు కూడా తీసుకొస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

02ATP27_02ATP27.qxd 17-02-2025 PM 10:28 Page 1



## వైభవంగా వార్షికోత్సవ వేడుకలు

హిందూపురం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త




ప్రత్యేక అలంకరణలో శ్రీవారు, కళ్యాణోత్సవం దృశ్యం



పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు
కమనీయం శ్రీవారి కల్యాణం

పట్టణంలోని ఆర్పిజిటి రోడ్డులో శ్రీ బాలాజీ నగర్ నందు వెలసిన శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 21 వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం వైభవంగా జరిగా యి. తెల్లవారుజామున సుప్రభాత సేవ, ధ్వజారోహణం, ప్రాకారోత్సవం నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం శ్రీదేవి భూదేవిసమేత శ్రీవారి కల్యా ణోత్సవం కమనీయంగా జరిగింది. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, గోవింద నామస్మరణల మధ్య ఘనంగా వేడుకలు జరిగాయి. తదుపరి భక్తు లకు అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు, ప్రసాద్, నామా రవి, ఆర్యవైశ్య నాయకులు ప్రకాష్, తదితరులతో పాటు టిడిపి నాయకులు పామిశెట్టి శేఖర్ దంపతులు, ఈడిగ రామకృష్ణప్ప, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ హరినాథ్, ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం హిందూపురం అధ్యక్షులు శేఖర్ గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సాయంకాలం డోలోత్సవం, నాద నీరాజనం, శాత్తు మొఱ, మహా మంగళహారతి, శయనోత్సవం ఘనంగా జరిగాయి.

## దోపిడీ కేసులో నలుగురు అరెస్ట్

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

హిందూపురం పట్టణం పరిసర ప్రాంతాలలో దారీ దోపిడీలకు పాల్పడుతున్న నలుగురు ముద్దాయిలను సోమవారం హిందూపురం రెండవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు కేసుకు సంబంధించి హిందూపురం డిఎస్పి మహేష్ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ చర్లపల్లి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు చెడు వ్యసనాలకు బానిసై సులువుగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో దారి దోపిడీలకు పాల్పడేవారని అన్నారు హిందూపురం పరిసర ప్రాంతాలలో కొత్త వ్యక్తులను టార్గెట్ చేసుకొని వారిని భయపెట్టి వారి నుంచి మొబైల్ ఫోను మోటార్ సైకిల్ లాక్కొని వారిని భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా వారి వద్ద నుంచి డబ్బులు లాక్కొని పంపించేవారని ఇదే క్రమంలో ఈనెల 14వ తేదీన ఉదయం 9 గంటల సమయంలో జ్యోతిష్యం చెప్పుకుంటూ జీవనం సాగించే పామిడి మండలం అనంతపురం జిల్లాకు చెందిన కుల్లాయప్ప ను అడ్డగించి అతని సెల్ఫోన్ మరియు మోటార్ సైకిల్ తాళం చెవి లాక్కొని అతనిని భయపెట్టి డబ్బులు దోచుకోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఈ క్రమంలో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయని డిఎస్పి తెలిపారు ఈ కార్యక్రమంలో హిందూపురం రెండవ పట్టణ ఇన్చార్జి సీఐ జనార్ధన్ ఒకటో పట్టణ సీఐ రాజగోపాల్ నాయుడు అఫ్గేడ్ సిఐ ఆంజనేయులు సిబ్బంది పాల్గొన్నారు.

## శోకసంద్రంలో బ్రహ్మసముద్రము.

### అధికార లాంఛనాలతో బియస్ఎఫ్‌జవాన్ లక్ష్మన్న అత్యక్రియలు

బ్రహ్మ సముద్రం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



లక్ష్మన్న భౌతికకాయాన్ని తరలిస్తున్న దృశ్యం



బియస్ఎఫ్ జవాన్ లక్ష్మన్న ఫైల్ ఫోటో



అధికారులు లాంచనాలతో అంత్యక్రియలు

మండల కేంద్రం లోని బియస్ఎఫ్ జవాన్ లక్ష్మన్న గత శనివారం డిల్లీలో జమ్మూ కాశ్మీర్ కు ఉద్యోగ రీత్యా రైలునందు కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తుండగా డిల్లీ రైల్వే స్టేషన్ నందు చైన్స్నాచర్ తన భార్య మేడ నందున్న బంగారు చైన్ ను లాగుకొని వెళ్లాగా లక్ష్మన్న హుటాహుటిన దొంగనున్నట్టుకొనె ఉద్దేశంతో ముందు వెనకా చూడకుండా ట్రైన్ నుండి రైల్వే ట్రాక్ పైదిగాడు అదే ట్రాక్ పై ట్రైన్ వస్తూట్రైన్ లక్ష్మన్న ను ఢీ కొనడంతోఆచటననే ప్రాణాలు కోల్పోయాడు డిల్లి రైల్వే పాలీసులు కేసు నమోదుచేసుకొని పి యం అనంతరం.బి యస్ ఎఫ్ సిబ్బంది సైనిక విమానం నందు బెంగళూర్ నకు తీసుకొని రావడం జరిగింది.బెంగళూర్ బి ఎస్ ఎఫ్ ఆర్మీ క్యాంప్ నందుసైనిక వందనం నిర్వహించిఅనంతరం రోడ్డు మార్గాన బ్రహ్మ సముద్రము నకు సైనిక వ్యాన్ నందు లక్ష్మన్న భౌతిక దేహాన్ని ఆదివారం 9గంట ల.సమయము నందు తీసుకురావడం జరిగింది.ఆ స మయమున తహసీల్దార్ సుమతి.యస్ఐ నరేంద్ర కుమార్.అర్ ఐ.నాగిరెడ్డి విఆర్ఓ వేణుగోపాల్ జడ్పిటిసి ప్రభావతమ్మ లక్ష్మన్న పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సోమవారం ఉదయం నుండి మండల పరిధిలోని నాయకులు కార్యకర్తలు.ప్రజలు తండోపతండాలుగా వచ్చి లక్ష్మన్నకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం సైనిక లాం చనాలతో ఊరేగిస్తూ స్మశాన వాటికకు చేర్చి సైనిక లాంచనా లతో.కేంద్ర బలగాలు రాష్ట్ర బలగాలు గౌరవ వందనం జరిపి అంత్య క్రియలు నిర్వహించారు.గ్రామమునందు హోటళ్ళు దు స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి.ఎంపిడి ఓ నంద కిషోర్.తహసీల్దార్ సుమతి.డిప్యూటీ తహశీల్దార్ శ్రీనాథ రెడ్డి.అర్ ఐ నాగిరెడ్డి ఎస్ ఐ నాగేంద్ర కుమార్ పోలీసు సిబ్బంది.తెలుగుదేశం పార్టీకన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు.వైసిపి కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి,పలువురు మండల నాయకులు, కార్యకర్తలు ఉద్యోగులు స్వచ్ఛందంగా హాజరై అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## గుండిగానిపల్లి రీ సర్వేను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 17 ప్రభాతవా ర్త



రైతులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

మండలంలోని గుండి గాని పల్లి లో ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ సర్వేను సోమవా రం జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆర్డీవో వసంత బాబు తాసిల్దార్ సుమతి తో కలిసి రి సర్వే జరుగుతున్న గుండిగాని పల్లిరైతులతో రిసర్వే లో రైతుల తమభూములను హద్దులు ఏర్పాటుచేసుకొని సమస్యలు లేకుండా రైతుల తమ భూములు గట్లు వేయించుకొని సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు ప్రతి ఒక్క రైతు రీ సర్వేను సద్వినియోగం చేసుకొని గట్లు వేయించుకోవాలని రైతులకు సూచించారు కార్యక్రమంలో ఆరై నాగిరెడ్డి వీఆర్వోలు సర్వేర్లు విలేజ్ సర్వేర్లు రైతులు పాల్గొన్నారు

## ఉద్యానవన రైతులు రాయితీలను సద్వినియోగం చేసుకోండి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉద్యానవన శాఖ అధికారులు

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం డివిజన్ నందు రైతు సేవా కేంద్రం అధికారులతో ఉద్యాన శాఖ అమలుచేసే పథకాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఉద్యాన శాఖ జిల్లా అధికారి బి. ఎం.వి నరసింహారావు మరియు రఘునాథ రెడ్డి ఏపీఎంఐపి 2024 25 సం. ఉద్యాన శాఖ అమలు చేసే పథకాలను వివరిస్తూ ప్రస్తుతం ఉద్యాన పంటలు( మామిడి, చిని, దానిమ్మ, ద్రాక్ష) సాగు చేసే రైతులకు సొంతంగా ట్రాక్టర్ కలిగి మరియు అదే రైతు పేరు మీద ట్రాక్టర్ ఆర్ సి కలిగి ఉన్న ఉద్యాన రైతులకు ట్రాక్టర్ మోంటెడ్ స్ప్రేయర్లు 50శాతం రాయితీతో అందిస్తున్నారని ఈ సదావకాశాన్ని బ్రహ్మ సముద్రం పండ్లతోట రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా ఎస్సీ టార్గెట్ కింద కొత్త తోటల విస్తరణ, మల్చింగ్, హైబ్రిడ్ కూరగాయల సాగుకింద స్టేకింగ్ /ట్రేల్లీస్ పద్ధతిలో కూరగాయలు సాగుచేసిన రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలపడం జరిగింది. అలాగే రైతుకు మామిడి పండ్ల ఉత్పత్తిలో నాణ్యమైన అధిక దిగుబడులను ఇచ్చే "రక్షణకవచం (ఫ్రూట్ కవర్)"కూడా రాయితీ అందించడం జరుగుతుంది ఈ ఫ్రూట్ కవర్‌ని పిందెదశలో అనగా నిమ్మకాయ, కోడిగుడ్డు పరిమాణంలో ఉన్నప్పుడు వాడాలి. మంచి పిందెలను సంచిలో పెట్టి 3 సెంటీమీటర్ల పైన తొడిమకు సంచికి ఉండే తీగను గాలి చొరపడకుండా కట్టాలి, 50 రోజుల తర్వాత దీన్ని కోసుకోవచ్చు.. ఈ ఫ్రూట్ కవర్ వాడడం వలన ముఖ్యంగా ఊజు ఈగ,మచ్చలు ,తేనె మంచి పురుగు, తామర పురుగు మొదలగు వాటిని నియంత్రించి నాణ్యమైన పండ్ల దిగుబడికి తోడ్పడడమే కాకుండా అధిక సూర్య రశ్మి నుండి వడగండ్ల వాన నుండి కాపాడుతుంది ఎటువంటి క్రిమి కీటకాలు పండ్లను నాశనం చేయకుండా మరియు పురుగు మందులు వాడనవసరం లేదు అలాగే కాయకు ఉండే సహజ మంచి లక్షణాలను పెంచి తొడిమ దృఢంగా తయారై కాయ పరిమాణాన్ని పెంచుతూ దాని యొక్క సహజరంగును కూడా పెంచుతుంది. ఒక ఫ్రూట్ కవర్ రూ.2/. ఇలా ఒక హెక్టార్ వరకు రాయితీ అందించడం జరుగుతుంది. కావున ఈ అవకాశాన్ని ఉద్యాన రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం కంబదూరు ఉ ద్యానాధికారులు ఆర్ఎస్కే అధికారులు పాల్గొనడం జరిగింది.

## బిఎస్ఎఫ్ జవాన్ పార్థివదేహానికి నివాళులు అర్పించిన సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు

కళ్యాణదుర్గం రూరల్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



బిఎస్ఎఫ్ వీర జవాన్ వడ్డే లక్ష్మణ మూర్తి పార్థివ దేహానికి నివాళులర్పించిన కళ్యాణదుర్గం సైనిక్ సంక్షేమ సంఘం అధ్యక్షులు

బ్రహ్మనముద్రం మండలం స్థానికేతుడు వడ్డే రామచంద్ర కుమారుడు బిఎస్ఎఫ్ వీర జవాన్ వడ్డే లక్ష్మణ్ 14వ తేదీన ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో మరణించినారు ఆయన మృతదేహం స్థానిక బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో వీర జవాన్ లక్ష్మణమూర్తి పార్థివ దేహం అంతిమ యాత్రలో పాల్గొని ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసేన కళ్యాణదుర్గం సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకురి అమర్నాథ్ ,జనరల్ సెక్రెటరీ నారాయణస్వామి. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కళ్యాణదుర్గం సైనిక సంక్షేమ సంఘం అన్ని విధాలుగా అండదండలు ఉంటాయని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సైనికులు నరసింహారెడ్డి ,మాజీ సైనికులు సైనికుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అవగాహన

కంబదూరు,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



సైబర్ మోసాలపై పోలీసులు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండలంలోని కొత్తపల్లి, జక్కిరెడ్డిపల్లి ఓబుగానిపల్లి, గ్రామాల్లో సోమవారం ఎస్సై ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆటోల ద్వారా సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఆడియో రూపంలో సైబర్ నేరాల గూర్చి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్, ఫేక్ లోన్ యాప్స్, కొరియర్ ఫ్రాడ్ ఇతర ఆన్ లైన్ మోసాలపై అర్థమయ్యేలా తెలియజేశారు. సెల్ ఫోన్ లకు వచ్చే సందేశాల విషయంలో ప్రజలు ఎవరు మోసపోవద్దని సందేశాన్ని ఇచ్చారు. కావున సైబర్ మోసాల పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో హోంగార్డ్ కెబి కృష్ణమూర్తి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో మెరిసిన గుత్తి కళాకారులు

గుత్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



కళాకారులకు అవార్డు ప్రదానం చేస్తున్న దృశ్యం

గుత్తిఆర్ఎస్ పట్టణంలోని ఆర్ఆర్ డ్యాన్స్ అకాడమీ కళాకారులు తమ ప్రతిభ కనబరిచి తెలంగాణలో మెరిశారు. దాదా సాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత డాక్టర్ కె.విశ్వనాథ్ 96వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో సరస్వతి పరిషత్ వేదికలో నిర్వహించిన నృత్య పోటీల్లో అకాడమీ చెందిన విద్యార్థులు భార్గవ్, రీతికాలు విశిష్ట పురస్కారాన్ని అందుకున్నారు. వారిని డ్యాన్స్ మాస్టర్ రవి, నానీలు అభినందించారు.

## సీఎం హామీలపై త్వరలో ఉన్నతస్థాయి సమీక్ష

### జిల్లా కలెక్టర్ ఆమోదంపై కాలవ హర్షం

రాయదుర్గం, ఫ్రభవరి 17 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ

సీఎం హామీలపై త్వరలో ఉన్నతస్థాయి సమీక్ష ఏర్పాటుకు కలెక్టర్ వినోద్ కుమార్ అగీకరించారని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాయదుర్గం నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల వేదిక సోమవారం రాయదుర్గం పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణమండపంలో నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడానికి విచ్చేసిన కలెక్టర్‌తో స్థానిక ఎమ్మెల్యే కాలవ రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా నేమకల్లు పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీల అమలు పై చర్చించినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మాణం, ఆవులదట్ల బ్రాంచ్ కాలువ, హెచ్ఎల్సీ ఆధునీకరణ, జీడిపల్లి నుండి బీటిపికి క్రిష్ణా జలాల తరలింపు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. త్వరలో జిల్లా కేంద్రంలో ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజినీర్ సమక్షంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించటానికి కలెక్టర్ అంగకరించారన్నారు. ఉక్కు పరిశ్రమలు అధికంగా ఉన్న నియోజకవర్గంలో ఉక్కు పరిశ్రమ కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదనలు త్వరగా రూపొందిచాలని కోరామన్నారు. రాయదుర్గం ప్రాతంలో ఎక్కువ మంది గార్మెంట్స్ రంగంపై ఆధారనడినందున అవసరమైన కుట్టు మిషన్లు అందజేయాలని విన్నవించానన్నారు. మరి ముఖ్యంగా రాయదుర్గం పట్టణ పరిధిలో డంపంగ్ యార్డ్ కఉ స్థల పరిశీలన జరిగిందని త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరమన్నారు. వేసవిలో ఎదెరయ్యే తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.20లక్షల నిధులు మంజూరు చేయాలని, తాగునీటి సమస్య శాశ్విత పరిష్కారానికి అమృత్ ఇ కింద పంపిన ప్రతిపాదనలను ఆమోదించాలని విజ్ఞప్తి చేశానన్నారు. రాయదుర్గం పట్టణ అభివృద్ధికి అవసరమైన పర్యలు తీసుకోవాలని కోరామని కాలవ తెలిపారు. రాయదుర్గంలో ప్రత్యేకంగా ప్రజా సమస్యల వేదిక నిర్వహించి జిల్లా అధికారుల సమక్షంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. కలెక్టర్ తో పాటు జేసీ, ఇతరాత్ర జిల్లా అధికారులు రాయదుర్గం రావడమే కాకుండా సంపూర్ణ సహకారం అందించినందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రిజిస్టర్లు ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి..

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ.

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



గోదాములు పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

పౌరసరఫరాల గోదాములో స్టాకు వివరాలకు సంబంధించిన రిజిస్టర్లను గోదాము ఇంచార్జ్ ఎప్పటికప్పుడు నవీకరిస్తు ఉండాలని, రిజిస్టర్ లో నమోదు చేయబడిన స్టాకు పరిమాణము మరియు గోదాములో నిల్వ ఉన్న స్టాకు పరిమాణము రెండూ ఒకే విధంగా ఉండేలా చేడాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ ఆదేశించారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని పౌరసరఫరాల గోదామును జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గోదాములో సీసీ కెమెరాలు నిత్యము పనిచేస్తూ ఉండాలన్నారు. గోదాములో ఎటువంటి సరకూ వృధాగా ఉండకూడదని, అలాగే సరుకు రవాణా చేసేటప్పుడు జరిగే వృధాను అరికట్టుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గోదాములో కొలతలు వేయు యంత్రములు సక్రమంగా పని చేయునట్లు చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యావసరవస్తువులు, సరుకులు పంపిణీ జరిగేందుకు గోదాము నుండి ఎఫ్పి షాపులకు సరుకులు నిర్ణీత సమయములో సరఫరా చేయవలెనన్నారు. అంతకుముందు రాయద్గుం పట్టణంలోని సీపేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కోసం ప్రతిపాదించిన సర్వే నెంబర్ 252లో విస్తీర్ణం 4.20 ఎకరాల భూమిని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రమేష్ రెడ్డి, తహసీల్దార్ నాగరాజు, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి మరియు ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన మెట్టు

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



జయమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న మెట్టు

మండల పరిధిలోని జె.వెంకటంపల్లి గ్రామానికి చెందిన వైయస్ఆర్‌సిపి నాయకుడు అశ్వత్‌రెడ్డి మాతృమూర్తి రాచేపల్లి జయమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో వైయస్ఆర్‌సిపి నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పాల్గొని సోమవారం శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాచేపల్లి జయమ్మ ఆత్మకు శాంతి కలగాలని, ఆమె లేని లోటు కుటుంబ సభ్యులకు తీర్చలేనిదని ఆయన పేర్కొన్నారు. ఈ శ్రద్ధాంజలి ఘటించిన వారిలో మండల కన్వీనర్ లక్ష్మీకాంతరెడ్డి, గౌని ఉపేంద్రరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన, సీజనల్ వ్యాధులుపై అవగాహన

సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

జాతీయ నులి పురుగుల నిర్మూలన, సీజనల్ వ్యాధులు, పౌష్టికాహారము పై బ్రాహ్మణపల్లి లోని మహాత్మాగాంధీ జ్యోతి బా పూలె ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ పాఠశాల (బాలికల ) నందు డాక్టర్ జ్యోత్స్న అద్వర్యములో విధ్యార్థినులకు వైద్య పరీక్షలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నులి పురుగుల నిర్మూలన, పౌష్టికాహారము మరియు సీజనల్ వ్యాధులుపై అవగాహన కల్పించారు. ఇందులో బాగంగా పిల్లలు ఆరోగ్యవంతమైన జీవనం కోసం నులి పురుగుల నిర్మూలన ఎంతో అవసరమని, పిల్లలు రక్త హీనత,పోషకాహార లోపం,శారీరక మానసిక ఎదుగుదల లోపాలు నివారించవచ్చునన్నారు. నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు విరేచనాలు, బరువు తగ్గడం మొదలగు వాటి బారిన పడకుండా ఉంటారని తెలిపారు. అలాగే గోళ్ళనుచిన్నవిగా, శుభ్రముగా ఉంచుకొనవలెనని, ఎప్పుడు శుభ్రమైన నీటిని త్రాగవలెనని, ఆహారము పై ఎప్పుడు కప్పి ఉంచవలెనని, కూరగాయలు, పళ్ళు శుభ్రమైన నీటితో కడిగిన తరువాతే ఉపయోగించు కొనవలెనని అన్నారు. ఏదైనా తినకముందు, తిన్న తరువాత,మరుగు దొడ్డి వాడిన తరువాత చేతులు సబ్బుతో శుభ్రము చేసుకోవాలని, పరిసరాలను శుభ్రముగా ఉంచుకొనవలెనని, బయట తిరిగేటప్పుడు బూట్లు/ చెప్పులు ధరించవలెనని, బహిరంగ ప్రదేశాలలో మలావిసర్జన చేయరాదని, ఎప్పుడు మరుగు దొడ్డిని ఉపయోగించి తగు జాగ్రత్తలు పాటించి ఆరోగ్య వంతమైన జీవనము సాగించాలని, వ్యాదులపట్ల ఎవరు నిర్లక్ష్యం చేయరాదని, ఆరోగ్యము బాగలేనపుడు వెంటనే వైద్యులను సంప్రదించవలెనని తెలియపరిచారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాలు శుభ్రత పాటించి, పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది అని తెలియ చేశారు. తమ లక్ష్య సాధనకు ఆరోగ్యము ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి విధ్యార్ధిని నేను,నా ఆరోగ్యం,నాలక్ష్యం తప్ప వేరే ఆలోచన లేకుండా చదువు పట్ల, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం లేకుండా బాగా చదుకొని తమ జీవిత లక్ష్యం నెరవేర్చుకొని ఆనందమైన జీవనం సాగించాలని మరియు నోటచ్ పాటించవలెనని సూచించారు. ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ఇంచార్జ ప్రిన్సిపల్ జమునా బాయి, అసిస్టెంట్ ప్రిన్సిపల్ శివ జ్యోతి, వార్డన్ రాధ, ఆరోగ్య కార్యకర్తలు అనురాధ, భార్గవి ఆశా కార్యకర్త గులాబ్ జాన్ పాల్గొన్నారు.



బడి పిల్లలకు సిజనల్ వ్యాధులు, నులిపురుగుల నిర్మూలన పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

## లేపాక్షి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రముఖులను ఆహ్వానించిన లేపాక్షి ఆలయ చైర్మన్

లేపాక్షి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



జిల్లా ఎస్‌పిని ఆహ్వానిస్తున్న లేపాక్షి ఆలయ చైర్మన్

ప్రపంచ ప్రసిద్ధి చెందిన లేపాక్షి శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో ఈ నెల 25 నుండి జరగనున్న మహాశివరాత్రి బ్రహోత్మ వాలకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ పలువురు జిల్లా అధికారులతో పాటు స్థానిక అధికారులను కూడా ఆహ్వానించారు. జిల్లా ఎస్‌పి రత్నను కలిసి బ్రహోత్మవాలకు రావాలని పోలీసు బలగాలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓను ఆహ్వానించారు. అనంతరం పెనుకొండ ఆర్డీఓ ఆనంద్‌కుమార్‌ను ఆహ్వానించారు. హిందూపురం డిఎస్‌పి మహేష్, రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్రను ఆహ్వానించి బ్రహోత్మవాలు దిగ్విజయం చేయాలని కోరారు.

## యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ అదృశ్యం

-బుగ్గ సంఘాల సమీపంలో హంద్రీనీవా కాలువ పక్కన ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్, చెప్పులు లభ్యం

-బైకుపై బండరాయి పడి ఉండడంతో పలు అనుమానాలు

-డాగ్‌స్క్వాడ్‌తో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

గుంతకల్లు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



అదృశ్యమైన బోగాల తిరుమలరెడ్డి

ఓ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్న బోగాల తిరుమలరెడ్డి అనే వ్యక్తి సోమవారం ఉదయం అదృశ్యమయ్యారు. పట్టణంలోని తిలక్‌నగర్‌లో నివాసం వుంటున్న తిరుమలరెడ్డికి మండల పరిధిలోని బుగ్గ సంఘాల సమీపంలో 5 ఎకరాల పొలం వుంది. పొలం పనుల నిమిత్తం ఉదయం 7.30 గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరినట్లు భార్య కామేశ్వరి తెలిపారు. బయలుదేరిన గంట వ్యవధిలోనే హంద్రీనీవా కాలువ పక్కన బైకు, సెల్‌ఫోన్, చెప్పులు, లుంగీ పేలిక పడి వున్నాయి. బైకును గుర్తించిన చుట్టుపక్కల పొలాల వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న డిఎస్‌పి శ్రీనివాస్, రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్, టూటౌన్ సిఐ ఏపి మస్తాన్, కసాపురం ఎస్ఐ వెంకటస్వామి గాలింపు చర్యలు చేపట్టారు. ఆచూకి లభించకపోవడంతో డాగ్‌స్క్వాడ్‌ను పిలిపించి చుట్టుపక్కల ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బైకు పడి వున్న సమీపంలోనే కాలువ నీటి ప్రవాహం వద్ద పోలీసు జాగిలం ఆగింది. దీంతో కొట్టి ఏమైనా కాలువలో పడేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా వుండగా బైకు ముందు భాగం నుజ్జు నుజ్జు కావడంతో పాటు బైకుపైన బండరాయి పడి వుండడంతో కుటుంబసభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని కేసును త్వరలోనే ఛేదిస్తామని డిఎస్‌పి శ్రీనివాస్ తెలిపారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి శ్రీనివాస్

## బిజెపి నేతకు దుండగుల బెదిరింపులు ఎస్పీకి ఫిర్యాదు



ఎస్.పి. ని కలిసిన నాయకులు

హిందూపురం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం, కురుబ సంఘం నాయకులు కె.వెంకటాచలపతి పై కొందరు గుర్తుతెలియని దుండగులు బెదిరింపులకు పాల్పడ్డారు. స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని డిబి కాలనీలో నివసిస్తున్న చలపతి ఇంటి వద్దకు గత నెల 28న రాత్రి 10 గంటల సమయంలో ఇద్దరు దుండగులు ద్విచక్ర వాహనంపై వచ్చారు. చలపతి.. నీ అంతు చూస్తామంటూ.. బెదిరించి వెళ్లిపోయిన సంఘటనపై అదే నెల 30 తేదీన పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయితే ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా చలపతి పుట్టపర్తి వెళ్లి ఎస్పి రత్నకు ఫిర్యాదు చేశారు. తనకు ప్రాణహాని ఉందని దుండగులు ఆచూకీ తెలుసుకొని అరెస్టు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎస్పీ ఫోన్ చేసి హిందూపురం డిఎస్పిమహేష్ తో మాట్లాడి తగు చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా హిందూ ధార్మిక సంస్థ నాయకుడిగా ఆయన స్థానికంగా అనేక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని బిజెపి, ఇతర సంబంధిత నాయకులకు స్ఫూర్తిని ఇచ్చారు. హిందూ ధర్మానికి హాని కలిగించే దుష్టశక్తులపై ధైర్యంగా పోరాడడం రుచించని కొందరు ఈ తరహా బెదిరింపులకు దిగినట్టు తెలుస్తోంది. పోలీసులు తగిన విచారణ జరిపి దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు నాగరాజు ప్రసాద్, ఆర్టీసీ జగదీష్ తదితరులు కోరారు.

# పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంపుకు వంద రోజుల ప్రణాళిక...!

## గత ఎడాది నవంబర్ 1 నుండి మార్చి 10వ తేదీ వరకు అమలు - ప్రతి రోజు ఉదయం 8 నుండి సాయంత్రం 5గంటల వరకు ప్రత్యేక తరగతులు - మార్చి 17 నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

గత ఎడాది పదో తరగతి పరీక్షల ఫలితాల కంటే ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించడానికి విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎస్‌సీఈఆర్‌టి వంద రోజుల ప్రణాళికలు అమలు చేస్తుంది. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం5 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్య పాఠశాలల్లో 32,803 మంది పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారు. అందులో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు దాదాపు 19 వేల మంది ఉన్నారు. గత ఎడాది జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 80.09 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో జిల్లాకు 24వ స్థానం వచ్చింది. అయితే గత ఎడాది కంటే ఈ ఎడాది పదో తరగతి పరీక్షల ఫలితాల ఉత్తీర్ణత శాతం ఎక్కువ సాధించడానికి ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల కోసం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వంద రోజుల ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసి అమలు చేస్తున్నారు. ఆ షెడ్యూల్ ప్రకారంగా నవంబర్ 1వ తేదీ నుండి మార్చి 10వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారంగా ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు ప్రత్యేక తరగతులు, ఆ తర్వాత ఉదయం 9:15 నుండి 10:40 వరకు ఒక సబ్జెక్టు, ఆ తర్వాత 10:55 నుండి 12:15 గంటల వరకు ఒక సబ్జెక్టు, మధ్యాహ్నం 1:15 గంటల నుండి 2:30 వరకు ఒక సబ్జెక్టు, తర్వాత 2:40 గంటల నుండి 4 గంటల వరకు ఒక సబ్జెక్టు, ఆ తర్వాత సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు ఒక సబ్జెక్టుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్షలను ఈనెల 10వ తేదీ నుండి 20వ వరకు జరుగుతున్నాయి. ఈ పరీక్షల్లో పలాన సబ్జెక్టు ముందుగానే చదివించి ఆ మరుసటి రోజు పరీక్ష నిర్వహిస్తున్నారు. ఆ తర్వాత ఈనెల 21వ తేదీ నుండి 10మార్చివ తేదీ వరకు వంద రోజుల ప్రణాళిక షెడ్యూల్‌ను అమలు చేయనున్నారు. అలాగే మార్చి 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు పదో తరగతి విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్ నిర్వహించనున్నారు. సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతులు ఉదయం 9 గంటల నుండి 1 గంట వరకు ఒక టీచర్, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మరొక టీచర్ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఇలా సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కూడా పెడుతున్నారు. అదే విధంగా పదో తరగతి విద్యార్థులకు పీడీఎఫ్‌లో మోడల్ ప్రశ్నపత్రాలు, స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. ఈ విధంగా పదో తరగతి పరీక్షల ఫలితాల ఉత్తీర్ణత శాతం పెంచడానికి జిల్లా విద్యాశాఖ చర్యలు తీసుకుంటుంది. అయితే జిల్లా విద్యాశాఖ ఆశించిన విధంగా ఈ ఎడాది పదో తరగతి పరీక్షల ఫలితాల ఉత్తీర్ణత శాతం పెరుగుతుందా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

**మార్చి 17 నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభం :** ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించి పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను విద్యాశాఖ పరీక్షల విభాగం విడుదల చేసింది. ఆ షెడ్యూల్ ప్రకారంగా మార్చి 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పరీక్షలు జరుగునున్నాయి. ప్రతి రోజు ఉదయం 9:30 నుండి 12:45 గంటల వరకు జరుగునున్నాయి.

**ఉత్తీర్ణత శాతాన్ని పెంచుతాం : డీఈవో యం.ప్రసాద్ బాబు**

గత ఎడాది కంటే ఈ ఎడాది పదో తరగతి పరీక్షల ఫలితాల ఉత్తీర్ణత శాతాన్ని ఖచ్చితంగా పెంచుతాము. ఆ విధంగా వంద రోజుల ప్రత్యేక ప్రణాళికలు కూడా షెడ్యూల్ ప్రకారంగా అమలు చేసి పర్యవేక్షణ చేస్తున్నాము. నేను కూడా పాఠశాలల తనిఖీలకు వెళ్లినప్పుడు పదో తరగతి విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారని ఆరా తీస్తున్నాను.

# కూటమి పాలనలో విద్యార్థినీలకు రక్షణ కరువు

## - కేంద్రీయ విశ్వ విద్యాలయం హాస్టల్ విద్యార్థినీలకు రక్షణ కల్పించండి -బాలికల వసతి గృహాల పరిసరాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి - వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌యాదవ్


మాట్లాడుతున్న వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌యాదవ్

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 17ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి పాలనలో విద్యార్థినీలకు రక్షణ కరువైందని వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ.. అనంతపురం నగర సమీపంలోని బుక్కరాయ సముద్రం కేంద్రీయ విశ్వవిద్యాలయం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు బాలికల వసతి గృహం, స్నానాల గదుల్లోకి తొంగి చూసే ఘటనలు వెలుగు చూడటం దురదృష్టకరమన్నారు. గతంలో కూడా విద్యార్థినీలు ఇదే ఫిర్యాదులు చేసినప్పటికీ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు కనీసం బాలికల వసతి గృహం పరిసరాల్లో రక్షణ చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటు అన్నారు. ప్రతిష్టాత్మకమైన కేంద్రీయ విశ్వవిద్యాలయం బాలికల హాస్టల్‌లోని విద్యార్థినీలకు రక్షణ లేదంటే ఇక ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లో రక్షణ ఏ విధంగా ఉంటుందో గమనించ వచ్చన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళలపై, విద్యార్థినీలపై అకృత్యాలు పెరిగిపోతున్నా, పాలకులు కనీసం వాటిని అరికట్టే ప్రయత్నం కూడా చేయలేకపోవడం సిగ్గు చేటు అన్నారు. మహిళలకు రక్షణగా ఉంటానన్న పవన్ కళ్యాణ్ ఎక్కడ అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ బాలికల వసతి గృహాల ప్రాంగణాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి విద్యార్థినీల రక్షణకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మహిళా విభాగం నగరాధ్యక్షురాలు సాకే చంద్రలేఖ, మహిళ నేతలు భారతి, మహేశ్వరి, బాను, అనిత, శశికళ, విద్యార్థి విభాగం నేతలు నరేష్, శేఖర్, చందు, రాజేష్, సూర్య, అరుణ్ యాదవ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కార్పొరేషన్ల రుణ దరఖాస్తుల పరిశీలన - ఎంపిడిఓ భాస్కర్


ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ఈ నెల 18, 19 తేదీల్లో కార్పోరేషన్ల రుణ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల వ్యాప్తంగా ఉన్న బిపిఎల్ కుటుంబాలకు చెందిన బిసి, రెడ్డి, కమ్మ, కాపు, కమ్మరి, శాలివాహన, నిరు ద్యోగ అభ్యర్థులు రుణాల మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్నారని నేడు కెనరా బ్యాంకు వెంకటాంపల్లి పరిధిలోని జులా కాలువ, వాటి మజారా, పెరవలి గ్రామం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్లూరు, పరిధిలోని కల్లుమడి, గుమ్మేపల్లి, వాటి మజారా గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సలకం చెరువు పరిధిలోని సలకం చెరువు, నాయనవారిపల్లి, కొరివిపల్లి, ఉల్లికల్లు, రాచేపల్లి, పి.మట్లగొంది వాటి మజారా గ్రామాలు అభ్యర్థుల రుణ దరఖాస్తుల పరిశీలన జరుగునని, రేపు 19న బుధవారం ఆంధ్రప్రగతి బ్యాంకు తరిమెల పరిధిలోని తరిమెల, వాటి మజారా గ్రామాలు నిదనవాడ, ఆనందరావు పేట, రాచేపల్లి పంచాయితీ, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు గార్లదిన్నె పరిధిలోని ఆకు లేదు, లోలూరు, వాటి మజారా గ్రామాలు, కెనరాబ్యాంకు శింగనమల పరిధిలోని శింగనమల, వెస్ట్ నర్సాపురం, చక్రాయుపేట, సోదనపల్లి, నాగలగుడ్డం తాండా, వాటి మజారా గ్రామాలు దరఖాస్తు దారులు మండల ఎంపి డిఓ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు హాజరు కావాలని లబ్దిదారులు తమ రేషన్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్‌కం సర్టిఫికెట్; ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్‌బుక్ ఒరిజినల్ కాపీలు తీసుకుని హాజరు కావాలన్నారు.

# నియోజకవర్గ కేంద్రానికి శాశ్వితమైన రహదారిని ఏర్పాటు చేయండి

## - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి.నారాయణస్వామి


తహశీల్దారు బ్రహ్మయ్యకు బిస్కెట్స్ ఇస్తున్న దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రానికి అమరావతి హైవే రహదారి నుంచి శ్రీ రంగరాయల సర్కిల్ ఏర్పాటు చేసి సురక్షితమైన రహదారిని ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద సిపిఐ, తెలుగుదేశం, జైభీమ్ పార్టీ, ఎమ్మార్పిఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో అధికారులకు టి, బిస్కెట్లు ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు వెంకటేష్, జైభీమ్ నాయకులు రామాంజినేయులు, ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసులు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రం నుంచి అమరావతి కిపోయే సిక్స్ 544డి రహదారి మరువకొమ్మ నుంచి నియోజకవర్గ కేంద్రానికి వచ్చే దారి గత హైవే ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వలన మూసుకు పోయిందని, కావున శింగనమల కేంద్రానికి రహదారిని ఏర్పాటు చేసి, శివపురం గ్రామానికి బస్‌స్టాప్ సౌకర్యంతోపాటు శింగనమలకు రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. శింగనమలకు వచ్చే రహదారిలో బస్‌స్టాప్ ఏర్పాటు చేసి గతంలో మాదిరి తాడిపత్రి, అనంతపురం తిరిగే ఆర్టిసి బస్సులను పాత రోడ్డు నుంచి తిరిగేటట్లు ఆదేశా లు ఇవ్వాలని కోరారు. మండల కేంద్రానికి అడ్డుగా ఉన్న గుట్టను చదును చేసి పార్కును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మధు యాదవ్, చేనేత మధు, రామాంజినేయులు, చంద్రశేఖ ర్, ఓబుళపతి, మునిస్వామి, రూప్లానా యక్, జైరామ్‌నా యక్, మల్లన్న, లక్ష్మమ్మ, రామాంజినేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వెంటనే ఇంటి స్థలాలు మంజూరు చేయండి

## - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి


ర్యాలీ చేస్తున్న సిపిఐ నాయకులు


ధర్నాలో మాట్లాడుతున్న పాళ్యం నారాయణస్వామి

శింగనమల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా చాలా మంది పేదలు ఇప్పటికీ ఇంటి స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని, కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సమాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం తహశీల్దారు బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి వారికి పక్కా గృహాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ జిల్లా నాయకులు రామాంజినేయులు, ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసులు పాల్గొని సంఫీుభావం తెలిపారు. ధర్నా కార్యక్రమంలో సిపిఐ నాయకులు మధుయాదవ్, చేనేత మధు, రామాం జినేయులు, వెంకటరెడ్డి, నారప్ప, చంద్రశేఖర్, ఓబుళపతి, మునిస్వామి, నాగభయన్న, నారాయణ, చెన్నప్ప, రూప్లానాయక్, చికెన్ బాషా, మసూద వలి, రవి, దస్తగిరి, చితంబరప్ప తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులకు రక్షణ కల్పించాలి

## - జిల్లా ఎస్పీ జగదీష్‌కి వినతిపత్రం అందజేసిన ఐద్వా, ఎస్ఎఫ్ఐ నాయకులు


ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థిని హాస్ట ల్‌లో జరిగిన ఘటనపై సమగ్రమైన విచారణ జరపాలని ఘటన కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్‌కి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. అనంతపురం జంతులూరు వద్ద ఉన్నటువంటి సెంట్రల్ యూనివర్సిటీ వివిధ రాష్ట్రాల నుంచి విద్యను అభ్యసించడానికి విద్యార్థిని విద్యార్థులు సెంట్రల్ యూనివ ర్సిటీకి వస్తున్నారు నూతనంగా ప్రారంభించిన సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థిని హాస్టల్ బాత్‌రూమ్స్‌లో గుర్తు తెలియని వ్యక్తులు తొంగి చూస్తున్నారు అంటూ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వారా నాయకులు చంద్రిక, అశ్విని ఎస్ఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు భీమేష్, పట్టణ కార్యదర్శి శివ, పట్టణ ఉపాధ్యక్షులు సోము తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కాల నాగమ్మ మహోత్సవం

రాప్తాడు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ప్రజల, ఆచార్యుల ఆరాధ్యదేవత అయిన కాల నాగమ్మ (వీర నాగమ్మ) మహోత్సవం సోమవారం కన్నుల పండువగా ఆలయ కమిటీ సభ్యులు పూజారి రవీంద్ర ఆచారి శేఖర్, వీరయ్య బాలిష నిర్వహించారు. స్థానిక మండల కేంద్రంలోని సమీపంలో ఉన్న కాలనాగమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక పెద్ద సంఖ్యలో చేరుకుని దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీ పలువురు భక్తులు సంప్రదాయ సిద్ధమైన భోనాలను అమ్మవారికి సమర్పించుకున్నారు. టిడిపి మండల ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళీ, తహశీల్దార్ విజయకుమారి, సీఐ శ్రీ హర్ష విచ్చేసి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. భక్తులకు అన్న దాన ఏర్పాటు చేశారు. భక్తులతో ఆలయం కిటకిటలాడిపోయింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి దాతలు ముందకొచ్చి సాయం అందిస్తే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# కబ్జాదారులపై అనంతపురం త్రీటౌన్ పోలీసుల కొరడా

## మొన్న ఐదుగురిపై... నిన్న ఎనిమిది మందిపై... ఈరోజు ఐదుగురిపై భూకబ్జా కేసులు నమోదు అనంతపురం త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్

అనంతపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం త్రీటౌన్ పోలీసులు భూకబ్జాదారులపై కొరడా ఝుళిపించారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో మొన్న ఐదుగురిపై... నిన్న ఎనిమిది మందిపై... ఈరోజు ఐదుగురిపై భూకబ్జా కేసులు నమోదు చేశారు. తాజాగా నమోదు చేసిన కేసు నమోదుకు సంబంధించి అనంతపు రం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు సూచనలతో త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్ వివరాలు వెల్లడించారు.అనంతపురము నగరం విద్యారణ్య నగర్‌లో నివాస ముంటున్న కొమర్ల విజయ కృష్ణకు సర్వే నెంబర్ 89/9 నందు 3 సెంట్లు. ..90/5 నందు 12 సెంట్లు... 91/5 నందు 55 సెంట్లు... 91/6 నందు 12 సెంట్లు... అలాగే 92/2 నందు 30 సెంట్లు కలిపి మొత్తం 114 సెంట్లు తన పిత్రార్జిత ఆస్తి ఉంటోంది. సదరు భూమికి అనుకోని ఈశ్వర్ ప్రసాద్, క్రిష్ణమూర్తి, పసుపులేటి రామన్న కు చెందిన భూమి ఉంది. అయితే 30.01.2025 తేదీన కొంత మంది వ్యక్తులు ప్రజా సంఘం ముసుగులో భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, తాత్కాలిక గుడిసెలు నిర్మించారు. ఈ విషయం తెలిసిన బాధితులు తమ భూమి వద్దకు వెళ్లగా, కొం దరు వ్యక్తులు వారిని తిట్టి బెదిరించారు.కొమర్ల విజయ క్రిష్ణ ఫిర్యాదు మేరకు అనంతపురం మూడవ పట్టణ పోలీసు స్టేషన్‌లో భూ కబ్జా సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. అక్రమంగా, దౌర్జన్యంగా భూకబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవని సి.ఐ హెచ్చరించారు. ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షిం చబోమని, కఠినంగా వ్యవహరిస్తామని, అవసరమైతే భూకబ్జాలకు పాల్పడిన వారిపై పీడీ యాక్ట్ కూడా ప్రయోగిస్తామని తెలిపారు.

# అధైర్య పడకండి అండగా ఉంటాం


నివాళులు అర్పిస్తున్న వైసిపి నాయకులు

రాప్తాడు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని వరిమ దుగు గ్రామానికి చెందిన వైఎస్ ఆర్‌సిపి నాయకుడు చవ్వల నాగ భూషణ కుమారుడు చవ్వల రవికిరణ్ ఆరోగ్యం బాగాలేక మరణిం చడం జరిగింది. విషయం తెలుసు కున్న రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి వెళ్లి చవ్వల రవికిరణ్ భౌతికగాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అదే విధంగా మండల కన్వీనర్ సాకే వెంకటేష్, యూత్ కన్వీనర్ విశ్వనా థ్‌రెడ్డి, మాచిరెడ్డి, చెన్నారెడ్డి, తిరుపాల్‌రెడ్డి కూడా వెళ్లి నివాళులు అర్పించారు.

# మోడీ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమం

## - బిజెపి పట్ల ప్రజల్లో పెరుగుతున్న విశ్వసనీయత - జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్


పార్టీ కండువాలు కప్పి బిజెపిలోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

దేశంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో అన్ని వర్గాలకు మేలు చేకూరుత ొందని దీంతో బిజెపి పట్ల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని, బ ఇజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పేర్కొన్నారు. నగరంలోని ఇందిరా నగర్‌లో ఆనంద్, నాగరాజుతోపాటు పలు కుటుంబాలు సోమవారం బిజెపిలో చేరారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, సీనియర్ నేతలు చిరంజీవిరెడ్డి, రత్నమయ్య, కిరణ్‌గౌడ్, అశోక్‌రెడ్డి, దేవిరెడ్డి లక్ష్మిదేవి ఆధ్వర్యంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వం పట్ల నమ్మకంతో అన్ని ప్రాంతాల్లోనూ బిజెపిలోకి స్వచ్ఛందంగా చేరుతుం డటం శుభ పరిణామం అన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో బిజెపి బలమైన పార్టీగా అవతరిస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# బిజెపి నూతన మండల కమిటి ఎంపిక


బిజెపి మండల నూతన కమిటి సభ్యులు

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త బుక్కరాయ సముద్రం మండల బిజెపి అధ్యక్షులు చంద్రమోహా న్‌రెడ్డి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ సమక్షంలో బుక్కరాయసముద్రం వ నూతన కమిటిని జరిగింది. బిజెపి మండల ప్రధానకార్యదర్శి బి.నారాయణ స్వామి,సుధాకర్ మండల ఉపాధ్యక్షులు,కె .సూర ్యనా రాయణ ,మధుసూదన్, అక్కులప్ప కార్యదర్శులుగా, నాగలక్ష్మి, మల్లికార్జున,సాకే శ్రీనివాసులు,నరేష్, విరాందరిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి అశోక్‌రెడ్డి,ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే శివశంకర్,గంగారాజేష్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డి,కొండారెడ్డి, దినేష్‌రెడ్డి,దామాదర్, పృథ్వినాథ్,శివ,చిరంజీవి తదితిరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఆదేశాలతో బిసి నేత డా.సందే మాధవరావు టీచర్‌గా పునర్నియామకం

## - ఫలించిన భూమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్సీ కృషి


భూమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

బిసి నేత, సామాజిక సేవకులు డాక్టర్ సందే మాధవరావుని ఉపాధ్యాయ వృత్తిలోకి పునర్నియామకం కొరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అభ్యర్థన మేరకు గత ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆనాటి ప్రభుత్వం తెచ్చిన 117 జీవోను, విద్యా రంగంలో లోపాలు వ్యతిరేకిస్తూ, స్వచ్ఛంద పదవీ విరమణ చేసి, పోటీ చేసిన డాక్టర్ సందే మాధవరావుని టీచర్‌గా ప్రభుత్వ పునర్నియామకం చేసింది. ఇతని కోసం పలువురు ఎమ్మెల్యే లు, ఎంపిలు, వివిధ శాఖ మంత్రులు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి నాయకత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తెలియజే యడ ం జరిగింది. ఇంద ుకోసం సానుకూలంగా స్పం దిం చిన ముఖ్యమంత్రి ఆదేశా లతో అధికారులు అన్ని విధాలుగా పరిశీలించి, న్యా య, ఆర్థిక నిపుణులు సలహాలు సూచనల మేరకు, సర్వీసు నిబంధనలు ఆధారంగా ఆదేశాలు జారీ చేశారు. ఈయన నియామకం పట్ల బిసి సంఘాలు, విద్యార్థి, యువజన, ఉపాధ్యాయ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజకీయ వివక్షతలో దళిత అధికారిని బలి చేశారు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

కుల వివక్షత ఉన్నతాధికారులను వెంటాడుతూ కాటేస్తుందని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. విద్యుత్ శాఖ ఎస్‌ఈ కొమ్ము సంపత్‌కుమార్ అక్రమ బదిలీ ముమ్మాటికి రాజకీయ కుట్రేనని సాకే హరి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆదిలోనే విధుల్లో చేరడాన్ని కుల దురహంకారంతో వ్యతిరేకించారని విద్యుత్‌శాఖ సిఎండి చైర్మన్ ఉత్తర్వులున్నప్పటికీ మంత్రి అండదండలతో రెండు రోజులు అడ్డుకోవడం జరిగిందన్నారు. అప్పట్లో ఎస్సీ, ఎస్టీ, విద్యుత్, ప్రజా సంఘాలు ఆందోళన చేపటడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో అనుభవము నిజాయితీ అన్ని కలిగి ఉన్నప్పటికీ దళిత అధికారి ఉన్నత స్థాయిలో ఉండడం ఇష్టం లేకనే అనేక అవినీతి ఆరోపణలున్న వ్యక్తిని ఎస్‌ఈగా మంత్రి సిఫార్సు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. రాష్ట్రంలోనే ఎస్‌ఈ స్థానంలో ఒక అధికారి కొన సాగుతుంటే దానిని కూటమి ప్రభుత్వంలోని అగ్రకులాల వారు జీర్ణిం చుకోలేక బదిలీ వేటు వేయడం సిగ్గుచేటన్నారు. ఎస్‌ఈ సంపత్‌కుమార్ రాజకీయ కుల వివక్షత బదిలీని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సిఎండి సంతోష్ రావుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# బాలోత్సవంలో మొదటి బహుమతి



అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

నగరంలో అశోక్‌నగర్లఓని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన ఒకటో తరగతి విద్యార్థిని కరిష్మా జిల్లా స్థాయి అనంతబాలోత్సవంలో సబ్ జూనియర్ విభాగంలో ఇంగ్లీష్ రైమ్స్‌లో మొదటి బహుమతి సాధించినందుకు సోమవారం పాఠశాల కరస్పాండెంట్ కె.పుల్లారెడ్డి, ప్రిన్సిపాల్స్ రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు పుట్లూరు కేశవరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎం.శ్రీనివాసులుకు డాక్టరేట్ ప్రధానం


ఎం.శ్రీనివాసులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసేపల్లిలో గణిత సహాయకులుగా పని చేస్తున్న ఎం.శ్రీనివాసులు గణితంలో చేసిన పరిశోధనలకుగాను జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ అనంతపురం డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. ఈయన స్వస్థలం శింగనమల మండలంలోని నాగలగుడ్డం తాండా, ఈయన తండ్రి ఎం.లక్ష్మానాయక్, తల్లి ఎం.రామిబాయి, డాక్టర్ ఆర్ భవన విజయ పర్యవేక్షణలో గణితంలో ఆయన చేసిన ఎ స్టడీ ఆన్ వేరియస్ హై బ్రిడ్ నానోఫ్లూయిడ్ ఫ్లోస్ ఓవర్ ఎ ప్లాట్ ప్లేట్ విత్ థర్మల్ రేడియేషన్ అను పరిశోధనకు గాను జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సి టీ అనంతపురం నుంచి డాక్టరేట్‌ని ఎం.శ్రీనివాసులు అందుకున్నారు. తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు శ్రీనివాసులుని అభినందించారు.

# మండల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోండి


మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండల అభివృద్ధిలో ప్రతి ఒక్క అధికారి పాలుపంచుకోవా లని ఎంపిడిఓ భాస్కర్ పేర్కొ న్నారు. సోమవారం ఆయన మం డల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యా లయంలో మండల స్థాయి అధికా రులతో మండల అభివృ ద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహి ంచా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క అధికారి తమ పరిధిలో ఉన్న అభివృద్ధి పనులపై వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి వెంకటలక్ష్మి, ఏపిఓ శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఎం ఈఓ నరసింహరాజు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, పశువైద్యాధికారి, పంచాయితీ రాజ్ ఇంజినీర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికి ప్రజలు మద్దతూ తెలిపి పట్టం కట్టి నేటితో 4 సంవత్సరాలు పూర్తి

## గ్రామ ప్రజలందరికి మౌళిక సదుపాయాలు కల్పించాం. రూరల్ మండల గ్రామ సర్పచులు.


శారద ఆదినారాయణరెడ్డి


లక్ష్మికళ లోక్‌నాథ్‌రెడ్డి


సుగాలి పద్మావతి


క్రిష్టయ్య


భాస్కర్‌రెడ్డి


ప్రశాంత్‌కుమార్


కాటప్పగారి కృష్ణారెడ్డి

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి17ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలంలోని ప్రజలందరూ అభివృద్ధి సంక్షేమానికి 2021 ఫిబ్రవరిలో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభిమానులు తమ మద్దతూ తెలిపి సత్తాచాటి నేటితో 4 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని, అనంత రూరల్ మండలంలోని 24 గ్రామ పంచాయితీలకు ఎన్నికలు జరిగి అందులో 20 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులు, 01 స్థానంలో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపు,టిడిపి 03 స్థానాలలో విజయం సాధించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదవ సంవత్సరంలోకి అడుగు పెట్టడం జరుగుతుంది. అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా సావిత్రీ శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదవ సంవ త్సరంలోకి అడుగుపెట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2021 ఫిబ్రవరి17న జరిగిన పంచాయితీ ఎన్నికలలో అనంత రూరల్ మండలంలో గ్రామ సర్పంచులుగా ఎన్నికై ఏప్రిల్‌లో గ్రామ సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేసి తన పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగిందని ఈ నాలుగు సంవత్సరాలలో గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాలని ఎంతో అభివృద్ధి బాటలో నడిపించడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన వాటీని సకాలంలో పరిష్కరించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుందని గామ ప్రజలు తమ కుటుంబంపై ఉంచిన నమ్మ కాన్ని వమ్ము చేయకుండా వారి నమ్మకం మరింత రెట్టింపు పొందే విధంగా అహర్నిశలు పని చేసి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా అందిచడం జరుగుతుందన్నారు. అదే విధంగా గ్రామ ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయలైన సిసిరోడ్లు ,డ్రైనేజీ కాలువలు,తాగునీటి అందించి పంచాయితీని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు.

**CHANGE OF SURNAME**

I, DASARI VENKATRAMUDU S/o. D.VENKATESHAPPA, D No : 4-2, BC COLONY, PEDAPALLI (V), Sri Sathya Sai (District) - 515 231. Changing my name from DASARI VENKATRAMUDU to **KANA VENKATARAMUDU** (New Surname) Hence forth for all purposes.

**CHANGE OF SURNAME**

I, DASARI RAMESH S/o. D.Venkataramudu, D No : 4-2, BC Colony, Pedapalli (V), Sri Sathya Sai (District) - 515 231. Changing my name from DASARI RAMESH To **KANA RAMESH** (New Surname) Hence forth for all purposes

